క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అనురాధ

తుర్కయంజాల్: వేసవి కాలంలో చలివేంద్రాల ఏర్పాటుతో బాటసారులకు ఉపశమనం ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్తకుర్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుంట ఉదయశ్రీ, నాయకులు గుడ్ల అర్జున్ పాల్గొన్నారు.

వెల్జాల్‌లో బలగం సినిమా ప్రదర్శన



బలగం చిత్రాన్ని వీక్షిస్తున్న ప్రజలు

తలకొండపల్లి: మానవ సంబంధాలు కనుమరుగవుతున్న తరుణంలో బంధాలు, అనుబంధాలను గుర్తుకు తెచ్చే విధంగా బలగం సినిమా చాలా గొప్పగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్‌లో శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. పరిసర ప్రాంతాల ప్రజలు బలగం సినిమాను చూసి ఆయా పాత్రల్లో లీనమై కన్నీళ్ల పర్యంతమయ్యారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి: గ్రామాల అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్జాల్‌లో ఆయన జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబుర్ రహ్మాన్‌తో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మంజూరైన రూ.5 లక్షలతో సీసీరోడ్డు పనులను చేపడుతున్నామన్నారు. అనంతరం శ్రీనివాస్‌యాదవ్ అంతారంలో ఉపాధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రహ్మాన్, దస్తగిరి, ఎంపీటీసీ అంబాజీ, కార్యదర్శి శరత్, ఉపసర్పంచ్ అజీజ్, విష్ణు, రాజు, ప్రహ్లాద్‌గౌడ్, రవి, విజయ్, లక్ష్మీనారాయణగౌడ్, వెంకటయ్య, సుధాకర్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం: ఖానాపూర్ గ్రామానికి చెందిన పి.యాదయ్య అనారోగ్యంతో ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. నిరుపేద కావడంతో వైద్య ఖర్చుల కింద ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సిఫార్సు మేరకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.32 వేల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు బుధవారం బీఆర్ఎస్ నాయకులు అల్వాల్ వెంకట్‌రెడ్డి, మడుపు వేణుగోపాల్‌రావు అందజేశారు.

విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్నారు



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు: పదవ తరగతి పేపర్ల లీక్‌లకు పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఎస్‌సీ పేపర్ల లీక్‌లో బండి సంజయ్ కుట్రదారుడని, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు బండి సంజయ్ ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. లక్షలాది మంది ఎస్ఎస్‌సీ విద్యార్థుల జీవితాలతో బీజేపీ నాయకులు చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు. బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కల్యాణ్‌నాయక్, లండం గిరి, బీఆర్ఎస్ నాయకులు భీమయ్య, రమేశ్, వడ్డె వెంకటేశ్, శివకుమార్, యాదయ్య, జంతుక అల్లాజీ, కాలె విక్రం, రంజిత్, దేవేందర్, విజేందర్, కుమార్, రహీం, వినోద్ పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. వాడవాడల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం జగ్జీవన్‌రామ్ అందించిన సేవలను కొనియాడారు. నేతలు స్థానిక ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంచిపెట్టారు. పార్టీలకు అతీతంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. యువత ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి, నెట్‌వర్క్



మంచాల: జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలో జెడ్పీటీసీ నిత్యారెడ్డి తదితరులు



మంచాల: ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



ఆమనగల్లు: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



కడ్తాల్: జగ్జీవన్‌రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



యాచారం: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ శ్రేణులు



తుర్కయంజాల్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నేతలు



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీలో..

నేడు పంచాయతీ భవనం ప్రారంభం



గుంతపల్లి నూతన పంచాయతీ భవనం

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం ప్రారంభించనున్నట్లు సర్పంచ్ కరిమెల వెంకటేష్ తెలిపారు. నూతన పంచాయతీగా ఏర్పాటైన గుంతపల్లి గ్రామానికి పంచాయతీ భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఎమ్మెల్యే సహకారంతో రూ.20లక్షలతో పంచాయతీ భవనాన్ని అన్ని హంగులతో నిర్మించినట్లు ఆయన తెలిపారు. కాగా పంచాయతీ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గ్రామ సచివాలయంగా నామకరణం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు ట్రస్టు చేయూత



మెటీరియల్‌ను అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కడ్తాల్: నిరుపేదల ఇళ్ల నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూతనందిస్తున్నాడు. ట్రస్టు నిధులచే ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటున్నాడు. మండల పరిధిలోని రావిచేడ్‌లో శంకరయ్య, మొనాజి, నరసింహ, జరుపుల నాయక్, నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టారు. డబ్బులు లేక ఇంటి నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేశారు. స్థానిక నాయకులు, మాజీ ఎంపీటీసీ రంగయ్య ద్వారా విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ వెంకటేశ్ బుధవారం ట్రస్టు సభ్యులచే ఇసుక, కాంక్రీట్, సిమెంట్, స్టీల్, ఇటుక తదితర ఇంటి నిర్మాణ మెటీరియల్‌ను వారికి అందజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, మాజీ ఎంపీటీసీ రంగయ్య, రవి కుమార్, శేఖర్, సందీప్, రాములు, వినోద్, రమేష్, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాలు కాపాడేందుకు చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న



పార్కు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వప్న

హయత్‌నగర్: అభివృద్ధిలో పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ ముందంజలో ఉందని.. రోడ్లు, పార్కుల అభివృద్ధికి నిధులను కేటాయిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న అన్నారు. బుధవారం 21వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో రూ.8 లక్షలతో చేపట్టిన పార్కు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. పార్కుల స్థలాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి పార్కును అభివృద్ధి చేసేందుకు తగిన నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ ఓరుగంటి సుజాతా కిషన్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణా విజయశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అజీరా బేగం, కౌన్సిలర్లు జోర్క గీతా శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండల్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని గురువారం స్థానిక వైష్ణవిగార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు బుధవారం బీఆర్ఎస్ నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. 58 జీఓ కింద లబ్ధిపొందిన 77 మందికి పట్టాలు, 147 మందికి కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక బాలాజీ గార్డెన్‌లో ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారు



తలకొండపల్లి: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

- ఎన్ఎస్‌యూఐ నేతల అరెస్టు అప్రజాస్వామికం
- కాంగ్రెస్ నేతల నిరసన, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం

తలకొండపల్లి: ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ అరెస్టు అప్రజాస్వామికమని ఆ సంఘం మండల అధ్యక్షుడు రమేష్ అన్నారు. 10వ తరగతి పేపర్ లీకేజీలను నిరసిస్తూ బుధవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. పదవ తరగతి పేపర్ లీక్ వ్యవహారంపై ఎస్ఎస్‌సీ బోర్డును ముట్టడించడానికి వెళ్తున్న బల్మూర్ వెంకట్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించడం ప్రభుత్వ అణిచివేత ధోరణికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,సోషల్ మీడియా ఇన్‌చార్జి అజీం, టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడి పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..

ఇబ్రహీంపట్నం: విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి చంచల్‌గూడ జైల్‌లో పెట్టారని... వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నంలో ఆ పార్టీ నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు అనుకిరణ్ రెడ్డి, భరత్‌రెడ్డి, నవనీత్, సాయితేజ పాల్గొన్నారు.

సీఎం, మంత్రి రాజీనామా చేయాలి

కడ్తాల్: ఎస్ఎస్‌సీ పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి సబితారెడ్డి రాజీనామా చేయాలని ఎన్ఎస్‌యూఐ నేతలు మండల కేంద్రంలో బుధవారం సీఎం కేసీఆర్, మంత్రి సబితారెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వెంటనే విడుదల చేయాలి..

ఆమనగల్లు: ఎన్ఎస్‌యూఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఫరీద్ డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు మహేశ్, ఆబేద్, ధనుష్, మణికంఠ పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను విడుదల చేయాలి

బీజేపీ నేతల నిరసన



ఇబ్రహీంపట్నం: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ శ్రేణులు

ఇబ్రహీంపట్నం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఇబ్రహీంపట్నంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, అర్జున్‌రెడ్డి, సత్యానారాయణ, యాదగిరిరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, శ్రీశైలం పాల్గొన్నారు.

యాచారంలో ధర్నా..

యాచారం: బండి సంజయ్‌ను అరెస్టును నిరసిస్తూ యాచారం మండల బీజేపీ శ్రేణులు బుధవారం మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడురవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య యాదవ్, నాయకులు యాదయ్య, శ్రీనువాస్ యాదవ్, విజయ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంచాల మండలంలో..

మంచాల: బండి సంజయ్ అరెస్టును నిరసిస్తు మంచాల మండల కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భాషయ్య, మండల అధ్యక్షుడు గోవర్ధన్‌చారి, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, జంగయ్య గౌడ్, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, భిక్షపతి, శంకరయ్య, కిష్ట, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యమే..

తలకొండపల్లి: టెన్త్ ప్రశ్నాపత్రాలు లీకేజీ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ అనిల్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో బీజేవైఎం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. బీజేవైఎం మండలాధ్యక్షుడు శ్రీకాంత్, బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్, జిల్లా కార్యావర్గ సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలో..

కడ్తాల్: బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బీజేపీ నాయకులు బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, నాయకులు రాంరెడ్డి, భగీరథ్, మహేశ్, శ్రీశైలం, సాయిలు, మల్లేశ్, వెంకటేశ్, రవి, మధు తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన జైపాల్‌యాదవ్, అనితారెడ్డి

కడ్తాల్: ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి వారు పర్యటించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీఆర్ డీఈ తిరుపతిరెడ్డి, ఏడీఏ సుజాత, ఎంపీడీఓ రామకృష్ణ, ఏఈ పరమేశ్, ఏఓ శ్రీలతతో కలిసి గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం.. రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.12.50 లక్షలతో నిర్మించిన రైతువేదికలను ప్రారంభించడంతో పాటు రూ.1.85 కోట్ల వ్యయంతో ఊరవాగుపై నిర్మించనున్న వంతెనకు, రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి వారు భూమిపూజ చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, సర్పంచ్‌లు యాదయ్య, లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, నర్సింహగౌడ్, లోకేశ్, భాగ్యమ్మ, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, రాములుగౌడ్, నిర్మల, రాఘవరెడ్డి, రాంరెడ్డి, ఉపసర్పంచ్‌లు వినోద్, ముత్యాలు, పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు, సతీశ్, మహేశ్, జంగయ్య తదితరులు ఉన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి..

రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధి, కార్యకర్తపై ఉందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. పార్టీ శ్రేణులు ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. అంతకు ముందు పార్టీ శ్రేణులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, సర్పంచ్‌లు యాదయ్య, లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, నర్సింహగౌడ్, లోకేశ్, భాగ్యమ్మ, రైతు బంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్య, నాయకులు రాఘవరెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు హనుమాన్ శోభాయాత్ర

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ దళం ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హిందూదళం నాయకులు శ్రీకాంత్‌సింగ్ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో బుధవారం హిందూదళం నాయకులు శ్రీశైలం, టిల్లు యాదవ్, మహేశ్, ఆనంద్, శివ, నరేశ్‌తో కలిసి శోభాయాత్ర పోస్టర్లను శ్రీకాంత్‌సింగ్ ఆవిష్కరించారు. శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీపీ కృపేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనకు చెందిన శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్.. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారం ట్రస్టు సభ్యులచే రూ. 3000 ఆర్థిక సహాయం అందజేశారు. వారికి అండగా ఉంటామన్నారు. ఉప సర్పంచ్ సుధాకర్, రాజేందర్‌రెడ్డి, నర్సింహ, శ్రీరామ్, జగన్, శ్రీకాంత్, కిట్టు, శ్రీనయ్య, కృష్ణయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేతల పరామర్శ..

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిక్కల నర్సింహ (58) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాధిత కటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంజయ్యగుప్తా, ఎంపీటీసీ మాజీ సభ్యులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మృతి బీఆర్ఎస్‌కు లోటు

మంచాల: తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు నాయినంపల్లి గణేష్ (45) మరణం తీరని లోటని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డబ్బీకార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంచాల మండలంలోని రంగాపూర్ గ్రామంలో గణేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. గణేశ్ ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నత చదువు చదువుకుంటూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపు మేరకు అనేక పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారు. బీఆర్ఎస్ నాయకులు జగదీష్, పాండు, గోపాల్, రాజు, మహేష్, విజయ్, శేఖర్‌గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల నివాళి..

ఇబ్రహీంపట్నం: అనారోగ్యంతో మృతిచెందిన తెలంగాణ ఉద్యమకారుడు నాయినంపల్లి గణేశ్‌కు స్థానిక ఉద్యమకారులు బుధవారం నివాళులు అర్పించారు. మంచాల మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గణేశ్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. అనారోగ్యానికి గురై గణేశ్ మంగళవారం మృతి చెందారు. ఇబ్రహీంపట్నం అంబేడ్కర్ చౌరస్తాలో గణేశ్ చిత్రపటాన్ని పెట్టి నివాళులు అర్పించారు. ఉద్యమకారులు డబ్బీకార్ శ్రీనివాస్, జగదీశ్‌యాదవ్, గోపాల్, జగన్, మహేశ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.